ప్రజాపక్షం
PRAJAPAKSHAM
స్తంభాద్రి భద్రాద్రి
గురువారం | 25 | ఏప్రిల్ | 2024
పేజీలు 8

# బాలికలదేపై చేయి..



**-తగ్గిన ఉత్తీర్ణత శాతం**
**-రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన శ్రీచైతన్య, ఎస్ఆర్**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఇంటర్ ఫలితాల్లో బాలికలే పై చేయిగా నిలిచారు. బాలురు ఉత్తీర్ణత శాతం గణనీయంగా తగ్గిపోవడంతో గడిచిన మూడేళ్ల ఫలితాలతో పోల్చినప్పుడు ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం గణనీయంగా తగ్గిపోయింది. మొదటి సంవత్సరం ఫలితాల్లో 2022లో 69 శాతం మంది ఉత్తీర్ణులు కాగా 2023లో 67 శాతం ఉత్తీర్ణులయ్యారు. 2024లో మాత్రం 63.84 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 2022లో 71 శాతం ఉత్తీర్ణులు కాగా 2023లో 74 శాతం, ఈ ఏడాది స్వల్పంగా పెరిగి 74.20 శాతం

మిగతా 2లో..

# సవాలుకు సిద్ధం.. ముఖ్యమంత్రి సిద్ధమా

**-26న మృత వీరుల స్తూపం వద్ద ప్రమాణం**
**-ఖమ్మం సభలో హరీష్‌రావు**
**-ఉచిత బస్సు తప్ప కాంగ్రెస్ హామీలన్నీ బుస్సే**
**-ప్రజల ముందుకు రాలేని స్థితిలో కాంగ్రెస్**
**-వాళ్లు కొట్లాడుకుంటున్నారు.. ప్రజలు మనవైపు ఉన్నారు**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** రెండు లక్షల రుణమాఫీ, ఆరు గ్యారెంటీల అమలు పూర్తి చేస్తే రాజీనామా చేయడంతో పాటు తిరిగి పోటీ కూడా చేయనని ఇందుకు రేవంత్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారా అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ నాయకుడు హరీష్‌రావు సవాల్ చేశారు. రూ. 39 లక్షల కోట్ల రుణమాఫీతో పాటు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తే ఈ నెల 26న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రమాణం చేసేందుకు మృత వీరుల స్తూపం వద్దకు రావాలని ఆయన సూచించారు. ఖమ్మంలో బుధవారం జరిగిన బిఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు నామినేషన్ కార్యక్రమంలో హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీక్వెల్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలను వంచించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన ఏ హామీని అమలు చేసే స్థితిలో కాంగ్రెస్ పార్టీ లేదన్నారు. హామీల అమలుపై అబద్ధపు ప్రచారం చేస్తున్నారని మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వలేదని, రైతులకు రూ. 15వేల రైతుబంధు ఇవ్వలేదని, పింఛన్ నాలుగు వేలకు పెంచలేదని, రుణమాఫీ చేయలేదని, తులం బంగారం ఇవ్వలేదని హరీష్‌రావు ఆరోపించారు. తెలంగాణ మహిళలకు, రైతులకు ప్రభుత్వం బాకీ పడిందని తెలంగాణ ఆడపడుచులకు లక్ష గ్రాముల బంగారం సైతం ఇవ్వాల్సి ఉందన్నారు. ఒక్కో మహిళలకు రూ. 10వేలు బకాయి పడ్డారని ఆయన ఆరోపించారు. హామీలు అమలు చేయకుండా ప్రజల ముందుకు వస్తే కాంగ్రెస్ నేతలను నిలదీస్తారని హరీష్‌రావు తెలిపారు. ఖమ్మంలో కాంగ్రెస్ నేతలు కొట్లాడుకుంటున్నారని నామినేషన్‌కు మరోక రోజు మాత్రమే గడువు ఉండగా ఇంత వరకు అభ్యర్థిని తేల్చుకోలేని స్థితిలో ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. పూటకొక అభ్యర్థి పేరు తెర మీదకు వస్తుందని బయటి వ్యక్తులను తీసుకు వచ్చి నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని హరీష్‌రావు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మార్పు వస్తున్నారన్నారని కానీ ఇక్కడ ముగ్గురికి నౌకరి వచ్చింది తప్ప ఎటువంటి మార్పు రాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కండ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నారని అది దిగాలంటే ఖమ్మం ఎంపిగా నామ నాగేశ్వరరావును గెలిపించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బాండు పేపర్లు తీసుకుంటే నమ్మకం ఉండేదని కాంగ్రెస్ పుణ్యమా అని ఇప్పుడు ఆ నమ్మకం కూడా పోయిందన్నారు. బాండు పేపర్లు వదిలి దేవుని పై ఒట్లు వేస్తున్నారని ఇక భవిష్యత్తులో ఏమి చేస్తారో అర్థం కావడం లేదని హరీష్‌రావు అన్నారు. ముస్లింలకు మంత్రి వర్గంలో ఎప్పటి నుంచో స్థానం కల్పిస్తూ వచ్చారని కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో మాత్రం ముస్లింలకు అవకాశం దక్కలేదని రంజాన్ తోఫా ఇవ్వలేదన్నారు. మున్నూరు కాపులకు, యాదవులకు కూడా అన్యాయం చేశారని తెలిపారు. గొర్రెలు పంచుతామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఆ ఊసెత్తడం లేదని పైగా డిడిలు కూడా తిగిరి ఇవ్వడం

మిగతా 2లో..

# జోరుగా నామినేషన్లు



**-కాంగ్రెస్ నుంచి మరో ఇద్దరు**
**-బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నామ**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** నామినేషన్ల ప్రక్రియ బుధవారం జోరుగా సాగింది. మరో రోజు మాత్రమే గడువు ఉండడంతో వివిధ పార్టీలకు చెందిన వారితో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. బుధవారం ఒక్క రోజే ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. భారీ ర్యాలీగా బయలుదేరిన నామ నాగేశ్వరరావు రిటర్నింగ్ అధికారి విపి గౌతమ్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. ప్రత్యేక పూజల అనంతరం నెహ్రూ నగర్‌లోని ఆయన స్వగృహం నుంచి బయలు దేరిన నామ వెంట మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్థసారధిరెడ్డి, ఎంఎల్‌సి తాతా మధు, జెడ్పి ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, మేయర్ పునుకొల్లు నీరజ తదితరులు ఉన్నారు. నామినేషన్ ప్రక్రియ అనంతరం బిఆర్ఎస్ నేత హరీష్‌రావు, బిఆర్ఎస్ కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఇంత వరకు అభ్యర్థిని ప్రకటించక పోవడంతో కాంగ్రెస్ తరుపున మరో ముగ్గు రు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం రామసహాయం రఘురాంరెడ్డి నామినేషన్ దాఖలు చేసిన విషయం విధితమే. రాయల నాగేశ్వరరావు, పోట్ల నాగేశ్వరరావు, నాగా సీతారాములు బుధవారం కాంగ్రెస్ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. బిజెపి అభ్యర్థి తాండ్ర వినోదరావు మరో సెట్ నామినేషన్‌ను దాఖలు చేయగా సకల జనుల పార్టీ తరుపున రామ్మూర్తి, బహుజన సమాజ్ వాది పార్టీ తరుపున యర్ర కామేష్, జైబీమ్‌రావ్ భారత్ పార్టీ తరుపున కొప్పుల శ్రీనివాసరావు స్వతంత్ర అభ్యర్థులుగా లింగాల రవికుమార్, వాసం రామకృష్ణదొర, షేక్ అజ్జులు, నాగేందర్ సోమగాని, లింగం కృష్ణ, లకావత్ నాగేశ్వరరావు లు తమ నామినేషన్లను అందజేశారు.

## కాంగ్రెస్ అభ్యర్థిగా
# రఘురాంరెడ్డి



కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి



మంగళవారం రఘురాంరెడ్డి తరుపున నామినేషన్ వేస్తున్న కాంగ్రెస్ నాయకులు (ఫైల్)

**ప్రజాపక్షం/ ఖమ్మం :** కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థిగా రామసాయం రఘురాంరెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేసింది. సనాతన కాంగ్రెస్ కుటుంబానికి చెందిన రఘురాంరెడ్డి ప్రస్తుతం రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి స్వయాన వియ్యంకుడు. రఘురాంరెడ్డికి ఖమ్మం జిల్లాతో అవినావభావ సంబంధం ఉంది. ఖమ్మం జిల్లాలో ఆస్తులు కలిగిఉండటంతోపాటు పలు గ్రామాల్లో భూములు ప్రజా ఉపయోగార్థం దానం ఇవ్వడమే కాకుండా అభ్యర్థి కార్యక్రమాలకు దండుగా నిలిచారు. ఆయన తండ్రి సురేందర్ రెడ్డి పార్లమెంటు సభ్యునిగా, శాసన సభ్యునిగా పనిచేసిన చరిత్ర ఉంది. రఘురాంరెడ్డికి సంబంధించి మంగళవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు రెండు సెట్ల నామినేషన్లు వేసిన విషయం విధితమే.

# సవాలుకు సిద్ధం.. ముఖ్యమంత్రి సిద్ధమా

(మొదటిపేజీ తరువాయి)

లేదన్నారు. ఖమ్మం ప్రజలు నాలుగు నెలల కాలంలోనే తాగు, సాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఇది పట్టించుకోకుండా నేతలు ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారని హరీష్‌రావు తెలిపారు. ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేసేందుకు సిద్ధంగా లేరని బిఆర్ఎస్ పట్ల , కేసిఆర్ పట్ల సానుకూలంగా ఉన్నారని కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఓటు అడగాలన్నారు. రేవంత్‌రెడ్డి రాహుల్ గాంధీని బాయ్ అంటూ నరేంద్ర మోడీని బడే బాయ్ అంటున్నారని తాను ఆర్ఎస్ఎస్ కార్యకర్తనని చెబుతున్నారని అనేక విషయాల్లో రాహుల్ గాంధీ విధానాలను ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వ్యతిరేకిస్తున్నారని హరీష్‌రావు తెలిపారు. ఆయన అదానీకి వ్యతిరేకమైతే రేవంత్‌రెడ్డి అదానీని పొగుడుతున్నారని వీటన్నింటిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఖమ్మంజిల్లాలో బిసి బిడ్డ గాయత్రి రవికి రాజ్యసభ స్థానమిచ్చి బిఆర్ఎస్ గౌరవించిందని బిసిలంతా బిఆర్ఎస్‌కు అండగా నిలవాలన్నారు.ఈ సభలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాజ్యసభ సభ్యులు గాయత్రి రవి, ఖమ్మం ఎంపి నామ నాగేశ్వరరావు, ఎంఎల్‌సి తాతా మధుసూదన్ తదితరులు ప్రసంగించగా బిఆర్ఎస్ నాయకులు జెడ్పి ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్‌రెడ్డి, మేయర్ పునుకొల్లు నీరజ, కొండబాల కోటేశ్వరరావు, మదన్‌లాల్, వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియా, తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం పార్లమెంటు పరిధిలోని వివిధ మండలాల నుంచి కార్యకర్తలు హాజరయ్యారు. ప్రత్యేక హెలికాప్టర్‌లో వచ్చిన హరీష్‌రావుకు స్థానిక నేతలు ఘన స్వాగతం పలికారు.



# ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్ ప్రభంజనం

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో ఎస్ఆర్ జూనియర్ కళాశాల ఖమ్మం విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారని విద్యా సంస్థల ఛైర్మన్ ఎనగందుల వరదారెడ్డి బుధవారం తెలిపారు. జూనియర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను ఇందూరి రష్మిక 468 మార్కులతో స్టేట్ ర్యాంకు సాధించింది. జూనియర్ బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను కె. మేరీ తేజస్విని, ఎస్. సాయి వర్షిత 437 మార్కులతో స్టేట్ ర్యాంకర్లుగా నిలిచినట్లు ఆయన తెలిపారు. సీనియర్ ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గాను శీలం నందితరెడ్డి 993 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకు, సీనియర్ బైపిసి విభాగంలో 1000 మార్కులకు గాను 990 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకర్‌గా సిహెచ్ తేజస్విని నిలిచిందని తెలిపారు. 460కు పైగా 150 మంది విద్యార్థులకు వచ్చాయని వారు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఛైర్మన్‌తో పాటు డైరెక్టర్లు సంతోష్‌రెడ్డి, మధుకర్ రెడ్డి, సిఈవో సురేందర్‌రెడ్డి, ఐ. సదన్‌రావు, ఖమ్మం జోనల్ ఇంచార్జి విజయ్‌భాస్కర్‌రెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, మధుబాబు, ప్రిన్సిపాల్స్ తదితరులు అభినందించారు.




# ఇంటర్‌లో నారాయణ విజయకేతనం

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఖమ్మం నారాయణ విద్యార్థులు విజయ కేతనం ఎగుర వేసినట్లు కళాశాల యాజమాన్యం బుధవారం తెలిపింది. జూనియర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను ఎల్. తేజాలాల్ 467, కె. ఆకాష్, సాయి చందన, యశస్వి కార్తీక్, కె. కుందన, డి. ఉన్నతి, శ్రావణ్ కంచర్ల 466 మార్కులు, డింపుల్ నాగశ్రీ సాయి 465 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. సీనియర్ ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గాను సిహెచ్ సాయి కుస్మిత 988, సంజన 986, ఎస్. భవిష్య 985, డి. శ్రీరాం 984, రుషిత 983, సాయి కార్తీక్ 980 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కోర్ డిన్ వెంకటరెడ్డి, డిన్ పాటి మాధవరావు, అధ్యాపకులు తదితరులు అభినందించారు.




# ఇంటర్‌లో డిఎంఎ విజయకేతనం

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఇంటర్ ఫలితాల్లో ఖమ్మం డిఎం కళాశాల విజయకేతనం ఎగురవేసినట్లు యాజమాన్యం బుధవారం తెలిపింది. బైపిసి ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 440 మార్కులకు గాను దరావత్ అంజలి 435 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో నాల్గవ స్థానం, బోడా ప్రియాంక 434 మార్కులతో ఐదవ స్థానం, వాంకుడోత్ తేజస్వి 431 మార్కులతో ఎనిమిదవ స్థానం, 430 మార్కులతో మోక్షిత శరణ్య, సానియాలు తొమ్మిదవ స్థానం, 429 మార్కులతో తూము వెన్నల 10వ స్థానం సాధించినట్లు తెలిపారు. 400 మార్కులకు పైగా 36 మంది విద్యార్థులు, 78 మంది ఏ గ్రేడ్లు సాధించినట్లు కళాశాల యాజమాన్యం రాయల సతీష్‌బాబు, ఈగ ధరణికుమార్ లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందించారు.



# ఇంటర్ ఫలితాల్లో కెఎస్ఎం ప్రభంజనం

**ప్రజాపక్షం/ తల్లాడ :** ఇంటర్ ఫలితాల్లో కెఎస్ఎం జూనియర్ కళాశాల మూడు స్టేట్ ఫస్ట్ ర్యాంకులతో విజయ భేరీ మ్రోగించిందని కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ తెలిపారు. బుధవారం ప్రకటించిన ఫలితాలలో ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను కటికి పూజిత, ఎండి రజిమున్ బేగం, పల్లెలపాటి భరత్‌కుమార్ 468 మార్కులతో స్టేట్ ప్రథమ స్థానంలో నిలిచినట్లు వారు తెలిపారు. కటిక శరణ్య 467, ఇంటి లక్ష్మి ప్రసన్న 465 మార్కులు సాధించినట్లు తెలిపారు. బైపిసి విభాగంలో ముచ్చర్ల జ్యోతి 406 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో షేక్ షమీరా 970 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ ప్రవీణ్, ప్రిన్సిపాల్ రామారావు, అధ్యాపకులు అభినందించారు.



# బాలికలదేపై చేయి..

(మొదటిపేజీ తరువాయి)

ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో నాల్గవ స్థానం సాధించగా ద్వితీయ సంవత్సరంలో ఐదవ స్థానం సాధించింది. వివరాల్లోకి వెళితే... ఇంటర్ మొదటి సంవత్సరంలో 16,015 మంది పరీక్షలకు హాజరు కాగా 10,224 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 8054 మంది బాలురకు గాను 4498 మంది ఉత్తీర్ణులు కాగా (55.85 శాతం), 7961 మంది బాలికలకు గాను 5726 మంది (71.93 శాతం) ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంకు సంబంధించి మొత్తం 14564 మందికి గాను 10806 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 7176 మంది బాలురకు గాను 4863 మంది (67.77 శాతం), 7388 మంది బాలికలకు గాను 5943 మంది (80.44 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి ఇంటర్ మొదటి సంవత్సరంలో 2466 మంది విద్యార్థులకు గాను 1214 మంది ఉత్తీర్ణులు కాగా, ద్వితీయ సంవత్సరంలో 2071 మంది విద్యార్థులకు గాను 1404 మంది ఉత్తీర్ణులయ్యారు.

**రాష్ట్ర స్థాయిలో శ్రీచైతన్య, ఎస్ఆర్ మొదటి స్థానం...**

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఖమ్మం శ్రీ చైతన్య జూనియర్ కళాశాలకు చెందిన బి. అంజలి ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. అదేవిధంగా ఎస్ఆర్ జూనియర్ కళాశాలకు చెందిన శీలం నందితరెడ్డి 993 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. బైపిసి విభాగంలో 990 మార్కులతో ఎస్ఆర్ కళాశాలకు చెందిన సిహెచ్ తేజస్విని రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. ఇంటర్మీడియట్ జూనియర్ ఎంపిసి విభాగంలో పలు కళాశాలలు 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించారు.

**మే 24 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు...**

ఇంటర్మీడియట్‌లో ఫెయిలైన విద్యార్థుల కోసం మే 24 నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలను బోర్డు నిర్వహించనుంది. ఉదయం ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు, మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 25 నుంచి మే రెండు వరకు ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షల ఫీజు చెల్లించేందుకు గడువు విధించారు. అదేవిధంగా ఫెయిలైన్ విద్యార్థులు లేదా మార్కులు తక్కువ వచ్చినట్లు భావించిన విద్యార్థులు ఏప్రిల్ 25 నుంచి మే రెండు వరకు రీ వాల్యూయేషన్, రీ కౌంటింగ్ కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. రీ కౌంటింగ్‌కు రూ. 1000, రీ వెరిఫికేషన్ కోసం రూ. 600 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

# సిపిఐ నాయకులు పండుగ వెంకయ్య మృతి

**ప్రజాపక్షం/ చింతకాని :** మండల పరిధిలోని బస్వాపురం గ్రామానికి సిపిఐ సీనియర్ నాయకులు పండుగ వెంకయ్య (75) బుధవారం మృతి చెందారు. సుదీర్ఘ కాలం కమ్యూనిస్టు పార్టీ గ్రామ బాధ్యతలను నిర్వర్తించిన వెంకయ్య కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన అనేక కార్యక్రమాలకు, ఆందోళనలకు నేతృత్వం వహించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఆయన మృతి వార్త తెలిసిన వెంటనే సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి బస్వాపురం చేరుకుని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో పాల్గొన్న వెంకయ్య మృతి అత్యంత బాధాకరమన్నారు. వెంకయ్య మృతితో నిబద్ధత కలిగిన కార్యకర్తను సిపిఐ కోల్పోయిందన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు దూసరి శ్రీరాములు, పగిడిపల్లి ఏసు, రాసాల మోహన్‌రావు, వేములకొండ రమేష్, మార్గం శ్రీనివాస్, బొడ్డు కొండలరావు, ఆవుల మన్మధరావు, కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, బిఆర్ఎస్ నాయకులు ఆవుల కోరివి తదితరులు ఉన్నారు.



# మొక్కజొన్న పంట దగ్ధం

**ప్రజాపక్షం/ బోనకల్ :** పక్కరైతు మొక్కజొన్న చొప్పకు నిప్పంటించడంతో 10 బస్తాల మొక్కజొన్న పంట దగ్ధమైంది. వివరాల్లోకి వెళితే... మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన అల్లిక లక్ష్మి నారాయణ కౌలుకు తీసుకుని మొక్కజొన్న సాగు చేశాడు. పక్కన ఉన్న రైతు నిర్లక్ష్యంగా వ్యవహరించి నిప్పు పెట్టడంతో ఆ మంటలు పక్కనే ఉన్న అల్లిక లక్ష్మి నారాయణ పొలానికి అంటుకున్నాయి. విరిసి మిల్లు పట్టేందుకు ఉంచిన మొక్కజొన్న కంకి పూర్తిగా కాలిపోయింది. న్యాయం చేయాలని రైతు వాపోతున్నాడు.

# రైతులను మోసం చేస్తే పుట్టగతులుండవు

**ప్రజాపక్షం/ ఖమ్మం :** దొంగ హామీలతో రైతులను మోసం చేస్తే పుట్టగతులుండవని బిజెపి ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద రావు కాంగ్రెస్‌ను హెచ్చరించారు. కూసుమంచి మండల కేంద్రంలో బుధవారం జరిగిన రైతు సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రైతులకు చేసింది శూన్యమన్నారు. మోడీ తన పథకాలతో గొప్ప విజన్‌తో వ్యవసాయాభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. మద్దతు ధర కోసం, కోల్డ్ స్టోరేజీల సదుపాయాలు, పామాయిల్ బోర్డు ఏర్పాటు కోసం తాను కృషి చేస్తానని ఆయన తెలిపారు. రైతులను ఘోరంగా మోసం చేసిన కాంగ్రెస్‌ను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని బిజెపి నేతలు పిలుపునిచ్చారు. కూసుమంచిలో బిజెపి రైతు సమ్మేళనానికి అపూర్వ ఆదరణ లభించింది. ఎడ్లబండ్లతో రైతులు ఎదురెగి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, నాయకులు చిలుకూరి రమేష్, చావా కిరణ్, ఎల్లరావు గౌడ్, వల్లభనేని పుల్లయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ ఫలితాల్లో న్యూవిజన్ విజయ దుందుభి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో ఖమ్మం నగరంలోని న్యూవిజన్ జూనియర్ కళాశాల విజయ దుందుభి మ్రోగించిందని విద్యా సంస్థల ఛైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్ తెలిపారు. జూనియర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను గొర్రెపాటి లలనిక చౌదరి 468, చెపూరి ప్రణయ్ 468 మార్కులు, ఈదర వేద సంహిత 467, రావెళ్ల అజిత 467, స్వర్ణ మనస్విక్ 467, గుర్రం యశ్విత్ 467, గడ్డం భవ్య 467, దొండేటి ప్రణతి 467, గొడుగు రిషిత 467 మార్కులు సాధించారు. బైపిసి విభాగం నుండి 440 మార్కులకు గాను ఏర్పుల సూర్యతేజ 437, రాజపుత్ర శీతల్ 436, మాచినేని ఆకాంక్ష 436, తిరునగరి నవీన 436, రొండ్ల రూపశ్రీ 436, బోడా యశ్వంత్ 436, ఎం. బిందుప్రియ 436, జక్కుల సిరి 435, పిల్లలమర్రి సంహిత 434, బానోత్ సంగీత 434, తమ్మినేని తనుశ్రీ 434, షేక్ అఫ్రిన్ తానియ 434 మార్కులు సాధించినట్లు ప్రసాద్ తెలిపారు. సీనియర్ ఎంపిసి విభాగం నుంచి 1000 మార్కులకు గాను నున్నా మోహన ఆదిత్య, ఎన్. వెంకటసాయి అభిరాం, కె. వర్షిత్, జి. మహస్వి 987 మార్కులు, బైసిపి విభాగం నుండి వి. జాగృతి పవార్, కె. జశ్వంత్ రామ్, ఎస్. అఖిల 983 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి మొదటి 10 టాప్ మార్కులలో జూనియర్ ఎంపిసి విభాగం నుండి 63 మంది, జూనియర్ బైపిసి విభాగం నుండి 21 మంది, సీనియర్ ఎంపిసి విభాగం నుండి 39 మంది, బైపిసి విభాగం నుండి 20 మంది విద్యార్థులు ఉన్నారని ఆయన తెలిపారు. ఇలాంటి ఘనమైన ఫలితాలు సాధించడం న్యూవిజన్‌కు ప్రతి యేటా సర్వ సాధారణమని ఆయన తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు ఛైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్, డైరెక్టర్లు సిహెచ్ కార్తీక్, గోపీచంద్, ప్రిన్సిపాల్ బ్రహ్మాచారి, శ్రీనివాస రావు, అధ్యాపక బృందం అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో రెజొనెన్స్ ప్రభంజనం

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఇంటర్మిడియట్ జూనియర్, సినియర్ ఫలితాల్లో స్టేట్ ర్యాంకులతో పాటు రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానంలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు నిలిచి ప్రభంజనం సృష్టించారని కళాశాల డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్‌రావు లు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను ఎస్. సుజిత్, బి. నిహారిక 467 మార్కులు, ఎం.ప్రేమ్‌సాయి, జి. దివ్యతేజ, మహ్మద్ సాదియా ఫిర్దోస్ 466 మార్కులు, పి. పూజిత, ఎన్. వెంకట సాయి ప్రేణిత, బి. చరిష్మా, బాలు ఈశ్వర్ వెంకట్ 465 మార్కులు, కె. భగవతి, పి. రాకేష్, మహ్మద్ నవీద్, ఎస్. సాయి కీర్తన్, ఎం. రోహిణి, ఎన్. సాయిశ్రీ, ఎన్. సాధన, కె. రేవంత్‌కుమార్, గరిడేపల్లి సృజన 464 మార్కులు, నాగార్జునపు వర్షిణి, పి.తరుణ్‌రెడ్డి, ఎ. జనని, ఎ. లహరి, జే. శ్రీవల్లి, వి. ధరణి 463 మార్కులు సాధించారని వీరితో పాటు 460కు పైగా 80 మంది విద్యార్థులు, 400కు పైగా 250 మంది విద్యార్థులు సాధించారన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసి విభాగంలో లింగాల అస్రీత 440 మార్కులకు గాను 433, ఎన్. జాహ్నవి 432, ఆవుల జాహ్నవి 431, చీరల మణికంఠ 429, కె. రూపశ్రీ 429 మార్కులు సాధించారని వారు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గాను



ఎన్. లక్ష్మి ప్రసన్న 989, పి. సాయితేజ 986, వి. విగ్నేష్ 985, ఎ. త్రిష 985, ఎం. నాగ త్రివేణి 984, రాకేష్ సుషాంత్ 983, సింధు 983 మార్కులు సాధించారని వారు తెలిపారు. 950కు పైగా మార్కులు 109 మంది విద్యార్థులు సాధించారన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో 1000 మార్కులకు గాను వై. లిఖిత 985, వాసు శ్రీహిత 969, ఫర్వీన్ బేగం 968 మార్కులు సాధించారని వారు తెలిపారు. 950కు పైగా మార్కులు 28 మంది సాధించారన్నారు. ఇంతటి ఘన విజయం సాధించడానికి అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, బోధన అనుభవం గల మేనేజ్‌మెంట్ కారణమన్నారు. ఘన విజయానికి కారకులైన విద్యార్థులను అభినందించారు.

# ఇంటర్‌లో రాష్ట్రస్థాయిలో శ్రీచైతన్య ప్రభంజనం

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీచైతన్య కళాశాల ఖమ్మం విద్యార్థులు అన్ని విభాగాలలో రికార్డు స్థాయిలో ఫలితాలు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రభంజనం సృష్టించినట్లు కళాశాల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య బుధవారం తెలిపారు. సీనియర్ ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గాను బి. అంజలి 993 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. కె. సిరి, ఎ. నీరజ, సిహెచ్ భార్గవి, వై. అంజలి 991 మార్కులు, బి. పందు, ఎస్‌కె రిజ్వానా, టి. యజ్ఞశ్రీ 990 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. జూనియర్ ఎంపిసి విభాగంలో ఏడుగురు విద్యార్థులు 470కు 468 మార్కులతో స్టేట్ టాప్‌గా నిలిచారని వారు తెలిపారు. ఎస్. సాకేత్, జి. రిషిక, కె. మణికీర్తి, పి. ప్రణతి, ఎస్. వినీల, టి. ఉత్తేజిత, పి. గణేష్ 468 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. సీనియర్ బైపిసి విభాగంలో 1000 మార్కులకు గాను జి. మనోజ్ఞ 987, పి. పూజిత, పి. వర్షిణి, ఎం. మానస 986 మార్కులు, ఎస్‌కె నసీం, డి. లహరి 985 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. జూనియర్ బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను బి. రిషిత, ఎ. జ్యోత్స్న, ఎం. మనీషా, వి. ప్రియాంక 437, డి. దుర్గా గుజారి, కె. సాయి జశ్వంత్, ఎండి సిద్రా, ఎన్. యశ్వంతి, వి. లియోరా, ఎ. విజయశ్రీ, ఎండి సునైనా తబ్సుమ్, పి. హరిణి, కె. ప్రవలిక, కె. కీర్తన, కె. హాసిని, వై. కావ్య లు 436 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. జూనియర్ ఎంఈసి విభాగంలో 500 మార్కులకు గాను హేమంత్ 479, దీప్తి 478 మార్కులు సాధించారు. జూనియర్ సిఈసి విభాగంలో 500 మార్కులకు గాను సత్రా రామ్ 478, ఎస్‌కె అయేషా ఫాతిమా 474, జూనియర్ హెచ్‌ఈసి విభాగంలో 500 మార్కులకు గాను ఎండి అజ్రా




మహిన్ 493 మార్కులు సాధించినట్లు సీనియర్ ఎంఈసి విభాగంలో 1000 మార్కులకు గాను ఆకాష్ 932, సిఈసి విభాగంలో ఎస్‌కె ఆర్మన్ పాషా 971, హెచ్‌ఈసి విభాగంలో వి. లక్ష్మి శ్రీజ 951 మార్కులు సాధించినట్లు జూనియర్ ఇంటర్‌లో 400లకు పైగా, సీనియర్ ఇంటర్‌లో 900 లకు పైగా 94 శాతం మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కళాశాల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్లు శ్రీవిద్య, బి. సాయిగీతిక, డిజిఎం సిహెచ్ చేతన్ మాథుర్, డీన్ ఎన్ఆర్ఎస్‌డి వర్మ, ఎంజిఎంలు సిహెచ్ బ్రహ్మం, జి. ప్రకాస్, గోపాలకృష్ణ తదితరులు అభినందనలు తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా..

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బాలికలు సత్తా చాటారు. ద్వితీయ సం. ఫలితాల్లో భాలికలు 77.04 శాతం సాధించగా, బాలురు 60.04 శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో 9291 మంది పరీక్షలు రాయగా, 6556 మంది పాస్ కావడంతో మొత్తంగా 70.56 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మొదటి సం. ఫలితాల్లో బాలికలకు 63.44 శాతం రాగా, బాలురకు 44.18 శాతం వచ్చింది. ప్రథమ సం.10206 మంది పరీక్షలు రాయగా 5596 మంది పాస్ కావడంతో మొత్తంగా 54.83 శాతం ఉత్తీర్ణత వచ్చింది.

# ఇంటర్ ఫలితాల్లో ఆర్‌జెసి ప్రభంజనం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఖమ్మం ఆర్‌జెసి జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటి ప్రభంజనం సృష్టించారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ బుధవారం తెలిపారు. ఎంపిసి ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 1000 మార్కులకు గాను యు. హరిక 983, సిహెచ్ కార్తీకేయ 980, ఎ. యువరాజ్ 964, బైసిపి విభాగంలో ఎం. హాసిని 970, ఇందుషా 959, డి. శ్రీచరిత 956 మార్కులు సాధించారన్నారు. అదేవిధంగా మొదటి సంవత్సరం సిఈసి విభాగంలో 500 మార్కులకు గాను పి. కార్తీక్ 468, ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను ఎస్. భువనేష్ బాబు 453, బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను కె. రాకేష్ 413 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాటు కృషి చేసిన అధ్యాపక బృందాన్ని ఈ సందర్భంగా అభినందించారు.

# ఇంటర్‌లో సత్తాచాటిన కస్తూర్బా విద్యార్థినులు

**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలంలోని కస్తూర్బా విద్యార్థినిలు బుధవారం ఇంటర్‌బోర్డు విడుదల చేసిన ఫలితాలలో సత్తాచాటారు. సెకండీయర్ ఎంపీసీలో 38మందికి గాను 33మంది పాస్ కాగా అందులో ఎస్‌కే మున్ని 982జిపిఎ,సెకండీయర్ బైపీసీలో 35మందికి గాను 31మంది పాస్ కాగా అందులో సిహెచ్ సానియా 946జిపిఎను సాధించింది. ఫస్ట్‌ఇయర్ ఎంపీసీలో 35మందికి గాను 31మంది పాస్ కాగా అందులో లావణ్య 464జిపిఎను సాధించింది. ఫస్ట్‌ఇయర్ బైపీసీలో 38మందికి గాను 32మంది పాస్ కాగా అందులో గ్రేస్ ఇవంజిలిన్ 432జిపిఎను సాధించింది. అదేవిధంగా వివిధ ప్రభుత్వ,ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న మండల విద్యార్థులు మంచి ఫలితాలతో పాస్ అయ్యారు.

# ఇంటర్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థుల ఇంటర్ లో ప్రతిభ చూపారు. ప్రథమ సంవత్సరం లో మొత్తం 75 మందికి గాను, 66 మంది పాసైయ్యారు. 9 మంది ఫైయిల్ అయ్యారు. 88 శాతంతో ఉత్తీర్ణీత సాధించారు. వీరిలో జీ.రూపశ్రీ అనే విద్యార్థి నికి 470 గాను, 466 మార్కులు సాధించి టాఫర్ గా నిలిచింది. ఇంటర్ సెకండ్ లో 74 మంది కి



గాను, 62 మంది ఉత్తీర్ణీత సాధించారు. 12 మంది ఫెయిల్ అయ్యారు. 81శాతం సాధించారు. వీరిలో మమత అనే విద్యార్థిని 1000 మార్కులకు గాను, 967 మార్కులు సాధించి టాఫర్ గా నిలిచింది. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ ప్రమీలా అభినందనలు తెలిపారు. అదే విధంగా నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో 139 మందికి గాను, 73 మంది తో 53 శాతం ఉత్తీర్ణీత సాధించారు. ఇంటర్ సెకండ్ లో143 మందికి గాను, 90 మంది తో 63 శాతం తో ఉత్తీర్ణీత సాధించారు. వీరికి కాలేజీ ప్రిన్సిపాల్ సత్యనారాయణ శాస్త్రి అభినందనలు తెలిపారు.

# ప్రజల దాహార్తిని తీర్చటమే సొసైటీ లక్ష్యం

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** వేసవి లో ప్రజల దాహర్తి ని తీర్చటమే సోసైటీ లక్ష్యమని భక్తరామదాసు సర్వీస్ సోసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో బుధవారం మజ్జిగ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...సోసైటీ ద్వారా అనేక ప్రజా హిత కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కోన్నారు.



ఏడాది చలి వేంద్రంలో మజ్జిగ ను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు సేవ చేయటం కోసం సోసైటీ కార్యచరణ ను రూపొందించిన్లు తెలిపారు. మారుమూల గ్రామాలలో కూడ సోసైటీ సేవలు త్వరలోనే విస్తృతం చేయనున్నట్లు పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తెల్లగొర్ల చిన్న లింగస్వామి, గెల్లా జగన్‌మోహన్‌రావు, రేలా నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం సీటును స్థానికులకు ఇవ్వాలి

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఖమ్మం పార్లమెంట్ స్థానాన్ని స్థానికులుకు ఇవ్వాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కు స్తానికులు వినతి పత్రం అందించారు. బుధవారం మండలంలో పర్యటన సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లకు స్తానిక కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడారు...పార్టీ కోసం కష్టపడ్డ వారికి అవకాశం కల్పించాలని కోరారు. అదిష్టానం పునారాలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కట్టెకోల సుధాకర్, నాయకులు బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, నాగేంద్రబాబు, కడియాల నరేష్, రెడ్డిమళ్ల బాబురెడ్డి, ధనమూర్తి, పగిడికత్తుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కూలీలుగా మారిన విద్యార్థులు



**ప్రజాపక్షం/కల్లూరు:** విద్యార్థులకు వేసవి సెలవులు కావడంతో 10 మరియు 20 మంది కలిసి బృందాలుగా ఏర్పడి మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలలు ,జూనియర్ డిగ్రీ, కళాశాలల విద్యార్థులు మామిడి కోతలకు వెళ్తున్నారు. 9వ తరగతి నుంచి ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు మామిడి కోతల కూలీలకు వెళ్తూ కూలీలుగా మారారు. పేద కుటుంబాలు కావడం వేసవి సెలవులు కావడం, ఖాళీగా ఉండటంతో కూలీలుగా మారి రోజువారి సుమారు రూ. 500 కూలి పొందుతున్నారు. కల్లూరు మండల పరిధిలోని పేరువంచ, బత్తులపల్లి, కల్లూరు, ముచ్చవరం, చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి, చెన్నూరు తదితర గ్రామాల విద్యార్థులు మామిడి కోతల కూలికి వెళ్తున్నారు. మండలంలో మామిడి తోటలు అధికముగా ఉన్న వెన్నవల్లి, పెద్ద కోరుకొండి, ముచ్చవరం, కల్లూరు, చెన్నూరు, చిన్న కోరుకొండి, ఎర్ర బంజర, లక్ష్మీ పురం, కొర్లగూడెం, నారాయణపురం, తదితర గ్రామాలతో పాటు ఇతర మండలాలకు తరలి వెళ్తూ కూలీలు సంపాదించుకుంటున్నారు.

## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనాల అమలు చేయించాలి



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు ఏరియా దుర్గా ఓ బి (డింపుల్) కంపెనీ ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనాల అమలు చేయించాలని కోరుతూ కొత్తగూడెంలోని కేంద్ర కార్మిక శాఖ విభాగం లేబర్ ఎన్ ఫోర్స్ మెంట్ ఆఫీసర్ (ఎల్ఈఓ) నల్లా శంకర్‌కి లిఖిత పూర్వక ఫిర్యాదు చేశానని మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా ఓసి4 లో ఓబి పనులు నిర్వహిస్తున్న దుర్గా ఇన్ ఫ్రా మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (డింపుల్) లో సక్సెస్ ఫుల్ సెక్యూరిటీ సర్వీసెస్ (ఎస్ ఎస్ ఎస్)మణుగూరు ఆధ్వర్యంలో 13 మంది వరకు స్థానికులు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పనిచేస్తున్నారని, వీరికి సెక్యూరిటీ ఏజెన్సీల నిబంధనల ప్రకారం సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు చెల్లిస్తున్నట్లుగా రోజుకి 709/ రూపాయలు చెల్లించాలి కానీ ఇక్కడ అమలు కాని పరిస్థితనీ, కనీస వేతనాలు కానీ ప్రావిడెంట్ ఫండ్ కానీ 8.33% బోనస్ కానీ అమలు కానీ పరిస్థితి కేవలం రోజుకి 400 రూపాయల దినసరి కూలి మాత్రమే చెల్లిస్తున్న పరిస్థితని ఇదేమిటని ప్రశ్నించిన గార్డులను నిర్ధాక్షిణ్యంగా పని నుండి తొలగిస్తున్న పరిస్థితని దయచేసి కేంద్ర కార్మిక శాఖ అధికారులుగా దుర్గా ఓబి కంపెనీలో సెంట్రల్ జీవో ప్రకారం కనీస వేతనాలు, ప్రావిడెంట్ ఫండ్, 8.33 బోనస్% సంక్షేమ పథకాలు అమలయ్యే విధంగా చూడాలని కోరానన్నారు. ఎల్ ఈ ఓ శంకర్ సానుకూలంగా స్పందించారని సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపడుతానని హామీ ఇచ్చారని తెలిపారు.

## నాసిరకం బ్రిడ్జి నిర్మాణంపై స్పందించాలి



**ప్రజాపక్షం/సుజాతనగర్:** మండల పరిధిలోని మంగపేట వేపలగడ్డ గ్రామాల మధ్యలో నాసిరకంగా చేపడుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు ఆపివేయాలని కోరుతూ గ్రామస్తులు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దతు తెలిపిన సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య సిపిఎం నాయకులు తో కలిసి జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం నుంచి నాసిరకంగా జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణ పనులు నాసిరకంగా నిర్మించడం వలన బ్రిడ్జి కూలిపోయిందని ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతుండగా ఇప్పటికే ముగ్గురు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పనులు జరుగుతున్నప్పుడు సంబంధిత అధికారులు సైట్ ఇంజనీరు, ఆర్ అండ్ బి ఏఈ, డిఈ లేకుండా పనులు కాంట్రాక్టర్ తన ఇష్టానుసారంగా సరైన నాణ్యత లేకుండా చేపట్టడం జరుగుతుందని అన్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో భవిష్యత్తులో బ్రిడ్జి కుంగిపోయి భారీ ప్రాణనష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. బడా కాంట్రాక్టర్ కావడంతో అధికారులు అటువైపు కూడా కన్నెత్తి చూడటం లేదని ఇష్టానుసారంగా నిర్మించడంతో కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అవుతుందని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, నాసిరకంగా నత్తనడకన నడుస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు నిలిపి వేయాలని, సదరు కాంట్రాక్టర్ లైసెన్సు రద్దుచేసి, అధికారులు వెంటనే వేరే కాంట్రాక్టర్ తో ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో పనులు జరపాలని, ఇదే పద్ధతి కొనసాగితే పెద్ద ఎత్తున ఈ ప్రాంతంలో ప్రజలను సమీకరించి ఆందోళన చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రైతు సంఘం నాయకులు, ధర్మ, సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్, సిపిఎం మండల నాయకులు కొండే కృష్ణ, బుల్లెట్ పుల్లయ్య, భాస్కర్ హత్తిరం, ఉడుగుల శ్రీకాంత్, గంగయ్య, జగన్, అంజి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో హార్వెస్ట్‌కు ఉన్నత శ్రేణి ఫలితాలు




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో హార్వెస్ట్ జూనియర్ కళాశాల విద్యార్థులు అగ్రశ్రేణి ఫలితాలు సాధించినట్లు కళాశాల యాజమాన్యం బుధవారం తెలిపింది. ఇంటర్ ఎంపిసి సీనియర్ విభాగంలో 1000 మార్కులకు గాను జి. గణేష్ గౌతమ్ 975 మార్కులు, ఎస్. సంధ్య 967, ఎ. చంద్ర సిద్ధార్థ 966, ఐ. రాజీవ్ 963, ఎ. గోపీచంద్ 960, ఎస్. కౌశిక్ 957, ఎం. వంశీ 957 అత్యుత్తమ మార్కు లు సాధించినట్లు వారు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి గ్రూప్ నుండి 470 మార్కులకు గాను సిహెచ్ జీవన తేజశ్రీ 467, ఎండి ఆకిఫ్ అద్నాన్ ఖురేషి, సిహెచ్ నిఖిత్ 466, సిహెచ్ నివేదిత, పి. వెంకట కౌషిక్ 465, సిహెచ్ భరత్, ఎన్. జాహ్నవిరెడ్డి 464, ఎస్‌కె కఫియ, ఎస్‌కె సన, ఎం. రోహిణి, సఫియుద్దీన్ 463, కె. భువన్ 462, ఎ. ప్రవిష్ట చౌదరి 461, జి. జీవన్ రుషిక్ 460 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. పలువురు విద్యార్థులు గణితం, భౌతిక, రసాయన శాస్త్రాంలో 100 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విద్యా సంస్థల కరస్పాండెంట్ పి. రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్. పార్వతిరెడ్డి అభినందించారు. కృషి చేసిన అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో గురుకులాల విద్యార్థుల విజయకేతనం



**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** మండల కేంద్రంలో ఉన్నటువంటి గురుకులాల విద్యార్థులు బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో వారి సత్తా చాటారు. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి గురుకులాలలో ఒకటి బాలురుకు సంబంధించినది కాగా రెండు బాలికలకు సంబంధించినవిగా ఉండగా ఇంటర్ ఫలితాలలో బాలికలదే పై చేయిగా నిలిచారు. తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ అఫ్లేటెడ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ బాలికలు, ఈ గురుకుల కళాశాల నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 71శాతం, ఇంటర్ ద్వితీయ సంవత్సరం 94శాతం ఫలితాలను సాధించారు. కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల నందు ఇంటర్ ప్రథమ సంవత్సరం 60శాతం, ఇంటర్ ద్వితీయ సంవత్సరం 79శాతం ఫలితాలను సాధించారు. అదే విధంగా తెలంగాణ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ బాలురు ఈ గురుకులం నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం 45శాతం, ఇంటర్ ద్వితీయ సంవత్సరం 69శాతం ఫలితాలను సాధించారు. ఈసందర్భంగా గురుకులాల ప్రిన్సిపాల్‌లు కొల్లూరు కవిత, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, స్పెషలాఫీసర్ కవిత విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో బ్రిలియంట్ విద్యార్థుల ప్రభంజనం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** స్థానిక సారపాక బ్రిలియంట్ జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి కార్పొరేట్ కాలేజ్‌లకు ధీటుగా మరొక సారి సారపాక కీర్తి కిరీటాన్ని రాష్ట్ర స్థాయిలో నిలిపారని బ్రిలియంట్ విద్యా సంస్థల అధినేత బిఎన్ఆర్ అన్నారు. ఈసందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించి విద్యార్థులకు బ్రిలియంట్ కళాశాల నందు ఆయన స్వీట్స్ తినిపించి విద్యార్థినీ, విద్యార్థులకి అభినందనలు తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గాను సిహెచ్ మానస 983, డి సుశ్రిత 976, బైపిసి విభాగంలో ఎం కుసుమ ప్రియ 915 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపిసి విభాగంలో 470 మార్కులకి గాను సిహెచ్ దుర్గా భవాని 464 మార్కులు సాధించగా, బైపిసి విభాగంలో ఎస్‌డి నీహా 381 మార్కులను సాధించారు. ఈసందర్భంగా బ్రిలియంట్ విద్యా సంస్థల అధినేత బిఎన్ఆర్ ఈ విజయానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు అధ్యాపక బృందంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ





**ప్రజాపక్షం/చండ్రుగొండ:** రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన ఇంటర్ ఫలితాల్లో స్థానిక కేజీబీవీ విద్యార్థులు ప్రతిభను చాటారు. బుధవారం విడుదలైనా ఫలితాల్లో స్థానిక కేజీబీవీ ఇంటర్ సెండర్ ఇయర్ ఎంపిహెచ్‌డబ్ల్యూలో ఎస్ ఏంజిల విద్యార్థిని 957మార్కులు సాధించగా, ఇదే వసతి గృహంలో సీఈసీ సెకండ్ ఇయర్‌కు చెందిన జి రమ్య 851 మార్కులు సాధించి కాలేజ్ టాపర్లుగా నిలిచారు. అదే విధంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం సీఈసీలో ఏ శ్రావణి 500 మార్కులకు గాను 397, ఎంపిహెచ్‌డబ్ల్యూలో బి హేమా 500 మార్కులకు గాను 433 మార్కులు సాధించారు. ఇంటర్ ఫలితాల్లో కేజీబీవీ ఫస్ట్ ఇయర్‌లో 57శాతం, సెకండ్ ఇయర్‌లో 94శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కేజీబీవీ స్పెషలాఫీసర్ ప్రియాంక తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపిడివో అశోక్, ఎస్ఐ మాచినేని రవి, ఎంఈవో సత్యనారాయణలు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ఆకస్మికంగా తనిఖీ



**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** గుంపెన గ్రామంలో సహకార సంఘం గుంపెన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పౌరసరఫరాల శాఖ డివిజనల్ మేనేజర్ త్రినాధ్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించేటువంటి రైతులకు ఎప్పటికప్పుడు తగిన సూచనలు సలహాలు ఇచ్చి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా సిబ్బంది సూచనలు సలహాలను రైతులకు అందించారు. ఎటువంటి అవకతవకలు జరగకుండా చూడాలని, రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. అదే విధంగా నామవరం సరిహద్దు ప్రాంతమైన మద్దుకూరు గ్రామాలలో గుంపెన సహకార సంఘం ఏర్పాటు చేసినటువంటి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి వాటి పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గుంపెన సహకార సంఘం సీఈవో వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రజలు కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారు..

**- బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కవితను గెలిపిద్దాం**
**-జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత**



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** రాష్ట్ర ప్రజలు అందరూ మాజీ సీఎం కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత అన్నారు. బుధవారం మణుగూరు మండలం గుట్ట మల్లారం హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు పినపాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సమావేశం రాష్ట్ర మాజీ ప్రభుత్వ విప్, పినపాక మాజీ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి మాలోత్ కవిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వారితో కలిసి జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత హాజరయ్యారు. ఈసందర్భంగా తొలిత బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి వారికి ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా సమావేశంలో జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు, అభిమానులు సమన్వయంతో కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్‌కు ప్రజలే దేవుళ్ళు అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని కొనియాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ అత్యధిత ఎంపి సీట్లు గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని, అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌కు ఓటు వేసి పొరపాటు చేశామని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు, కార్మికులు, దళితుల సుఖ సంతోషాలతో ఉన్నారని, ప్రతి మారుమూల గ్రామానికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందించారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, సొసైటీ ఛైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, సారపాక టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు, ఉద్యమ నాయకులు పోడియం నరేంద్ర, బిఆర్ఎస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షులు గోనెల నాని, బిఆర్ఎస్ నాయకులు చుక్కపల్లి బాలాజీ, బిట్రా సాయిబాబు, చట్టు ఆంజనేయులు, సాదిక్ పాషా, తోకల రమణ, భూక్య కృష్ణ, వల్లెపు బొబ్బిలి, పంగి సురేష్, సానికొమ్ము రామచంద్రారెడ్డి, యారం వెంకట్‌రెడ్డి, టిప్పు సుల్తాన్, మూడ్ మణికంఠ, నరసింహారావు, భూక్య శ్రీను, ములకలపల్లి ప్రసాద్, శౌకత్ అలీ, రంజిత్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయదారులు అరెస్ట్

**1.38కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు**



**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణంలో గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను మధిర టౌన్ ఎస్ఐ సంధ్య ఆధ్వర్యంలో అరెస్టు చేసి వారి వద్ద నుండి ఒకే కేజి 380గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు మధిర సిఐ మధు తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంది గామ క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎపి 39 ఎఫ్ఎ 64 నెంబర్ గల పల్సర్ ద్విచక్రవాహనంపై వస్తున్న మైలవరంపు చెందిన షేక్.జాఫర్, తమ్మిశెట్టి నర్సింహారావులు పోలీసులు చూసి పారిపోతుండగా వారిని పట్టుకుని విచారించగా వారి వద్ద గంజాయి ఉన్నట్లు తేలిందన్నారు. వారి వద్ద నుండి గంజాయిని స్వాధీనం చేసుకుని ద్విచక్రవాహనాన్ని సీజ్ చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరికి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన మధు ద్వారా మైలవరంకి చెందిన శివ వద్దకు గంజాయి సరఫరా అవుతుందని సిఐ తెలిపారు. శివ వద్ద నుండి కొనుగోలు చేసిన జాఫర్, నర్సింహారావు వివిధ ప్రాంతాల్లో గంజాయి అమ్ముతున్నట్లు విచారణలో తేలిందన్నారు. చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న పట్టణ ఎస్ఐ సంధ్య, ఇతర సిబ్బందిని ఆయన అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో 'సిద్ధార్థ ఒకేషనల్' ప్రభంజనం



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు పట్టణంలో గల సిద్ధార్థ ఒకేషనల్ జూనియర్ కళాశాల నందు బుధవారం తెలంగాణా రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ఫలితాలలో మార్కుల ప్రభంజనం సృష్టించింది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపిహెచ్‌డబ్ల్యూ (ఎఫ్) విభాగములో కొలువుల రచన 487/500, ఎలక స్వీటీ 483/500, కుర్సం గౌరీ 476/500 గానూ, ఎంఎల్‌టి విభాగములో గడదాసు సాయిశ్రీ 474/500, మహంకాళి మానస 468/500, సింగిరెడ్డి వసుధ 438/500గానూ మరియు ద్వితీయ సంవత్సరంలో ఎంపిహెచ్‌డబ్ల్యూ (ఎఫ్) విభాగంలో వంకా నవ్య శ్రీ 929/1000, జనగం దివ్యశ్రీ 920/1000, షేక్ రుక్సానా 904/1000 గానూ, ఎంఎల్‌టి విభాగములో జి.కార్తీక్ కుమార్ 959/1000, యం.డి.ఇస్రత్ 917/1000, భాగి వసుధ 906/1000 గానూ మార్కులతో రాష్ట్ర స్థాయి, జిల్లాస్థాయి మరియు మండల స్థాయిలో అత్యున్నత మార్కులు సాధించి విజయ ఢంకా మ్రోగించారు. ఏ మరియు బి గ్రేడ్ లలో మరెందరో విద్యార్థినీ విద్యార్థులు మార్కుల మ్రోత మ్రోగించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వల్లభనేని అజయ్ కుమార్ ఈ విజయానికి విద్యార్థుల కృషి మరియు అధ్యాపక బృందం యొక్క అంకితభావం గొప్పదని కొనియాడారు. విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమములో కళాశాల సిబ్బంది, మమత, కల్పన, స్వాతి,ఉషశ్రీ, వెంకటేశ్వరరావు, సతీష్ పాల్గొన్నారు.

## ఓటర్లకు సిబ్బందికి ఇబ్బందులు లేకుండా చూడాలి



**ప్రజాపక్షం/కల్లూరు:** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ రోజున ఓటర్లకు సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆర్డిఓ ఎల్ రాజేంద్ర గౌడ్ అధికారులకు ఆదేశించారు. కల్లూరు మండల పరిధిలోని అమ్మ ఆదర్శ పాఠశాలలలో ఆర్డిఓ రాజేంద్ర గౌడ్ పరిశీలించారు. విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు వికలాంగులకు ర్యాంపు సౌకర్యం రన్నింగ్ వాటర్ సిబ్బందికి అన్ని రకాల సౌకర్యాలు విశ్రాంతిగా ఉండే గదులు మౌలిక వసతులను పరిశీలించారు. ఓటర్లకు పోలింగ్ సిబ్బందికి అన్ని రకాల సౌకర్యాలు కల్పనలో స్థానికంగా ఉన్న అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలలో మౌలిక వసతులను పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ అధికారులకు ఆదేశించారు. గ్రామాలలో ప్రతి ఓటరు నిర్భయంగా ఉత్సాహంగా తమ ఓటును వినియోగించుకునేందుకు గ్రామాలలో ఓటర్లకు అవగాహన సదస్సులు నిర్వహించి చైతన్య పరచాలని ఆర్డిఓ గ్రామస్థాయి అధికారులకు ఆదేశించారు. మండల పరిధిలోని బుధవారం లక్ష్మీ పురం గోకవరం కొర్లగూడెం పేరువంచ ముగ్గు వెంకటాపురం తదితర గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, ఆర్ ఐ లు అన్వర్, స్టాలిన్ పంచాయతీ రాజ్ ఏఈ సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## విద్యార్థినిని అభినందించిన జడ్పీటిసి



**ప్రజాపక్షం/దమ్మపేట:** దమ్మపేట మండలం పట్వారి గూడెం మాజీ ఉపసర్పంచ్ రెడ్డి మల్ల నాగయ్య కుమార్తె ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 448 మార్కులకు సాధించి శాంతినికేతన్ సత్తుపల్లి టౌన్ ఫస్ట్ గా సాధించిన విద్యార్థికి దమ్మపేట జడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు స్వీట్ తినిపించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తండ్రి నాగయ్య రాయల నాగేశ్వరావు, కొనకళ్ళ రమేష్, బొజ్జ రమేష్, ప్రభాకర్ అభినందనలు తెలిపారు.

## తుమ్మల వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన ములుగు జిల్లా రైతులు



**ప్రజాపక్షం/దమ్మపేట:** మండల పరిధిలోని లింగాలపల్లి గ్రామంలో గల వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ క్షేత్రం పామాయిల్ తోటను ములుగు జిల్లా రైతులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పామాయిల్ తోటను రైతులకు తుమ్మల నాగేశ్వరావు దగ్గరుండి పామాయిల్ యొక్క ప్రయోజనాలు, దిగుబడులు వంటి అంశాలను రైతులకు వివరించారు. ఈ క్రమంలో రైతులు మంత్రి తుమ్మలను పామాయిల్ సాగు చేయటం వల్ల ఎటువంటి ప్రయోజనాలు కలుగుతాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ములుగు రైతులు పాల్గొన్నారు.

## కార్యదర్శులకు టెంట్లు పంపిణీ



**ప్రజాపక్షం/కల్లూరు:** ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలందరికీ గ్రామాలలో నీడనిచ్చేందుకు నీడ సౌకర్యార్థం 31 గ్రామ పంచాయతీల కార్యదర్శులకు టెంట్లు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు నీడ సౌకర్యార్థం, టెంట్లను పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పని ప్రదేశాలలో ప్రతి రోజు ఈ టెంట్ ను ఉపయోగించుకోవాలని, కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి సౌకర్యార్థం ఓఆర్ ఎస్ నీడ మెడికల్ కిట్లు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో హేమమాలిని, ఎంపీ ఓ సురేష్ బాబు, సూపరిండెంట్ శర్మ, టెక్నికల్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన కల్లూరు విద్యార్థిని



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు పట్టణానికి చెందిన మానుకొండ దీక్షిత్ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 467 మార్కులు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించింది ఈ విద్యార్థిని ఖమ్మంలోని శ్రీ చైతన్య కళాశాలలో చదువుతూ అత్యుత్తమ ప్రతిభ సాధించడం పట్ల తల్లిదండ్రులు మానుకొండ రమేష్ తో పాటు పట్టణ ప్రజలు మండల ప్రజలు విద్యార్థినిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## ఇంటర్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన శశాంక్



**ప్రజాపక్షం/ మధిర :** బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థి, మధిర ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ పాగి బాలస్వామి కుమారుడు పాగి శశాంక్ 470మార్కులకు గాను 466 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నాల్గొవ ర్యాంకు సాధించాడు. అదే విధంగా ఎంపిసి ప్రథమ సంవత్సరం విభాగంలో మామిళ్ళపల్లి వర్ష 466 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి నాల్గొవర్యాంకు సాధించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో ఎం.వర్ష 466, ఎపిహెచ్‌డబ్ల్యూలో కె.రేష్మ 500మార్కులకు గాను 480, ద్వితీయ సంవత్సరంలో ఎ.కీర్తన 922, మీనాక్షి 877, కె.దుర్గ 792, రామకృష్ణ 893 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జైదాస్ తెలిపారు. రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల యాజమాన్యం, పలువురు అభినందించారు.

## నామా నామినేషన్‌కు తరలిచిన బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/చండ్రుగొండ:** తాజా, మాజీ ఎంపి నామా నాగేశ్వరరావు ఖమ్మం పార్లమెంట్ స్థానానికి నామినేషన్ వేసే సందర్భంగా మండల నుంచి మండల వైస్ ఎంపిపి నరుకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం తరలి వెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నామా నాగేశ్వరరావు పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలివడం ఖాయమన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే గెలుపుకు నాంది అన్నారు. ప్రతి కార్యకర్త నాయకులు కలిసికట్టుగా పని చేసి గెలిపించుకొని తీరుదామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు భూపతి రమేష్, లింగయ్య, సుంకర రామారావు, సూరా వెంకటేశ్వర్లు, అంచె కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇఁటర్ ఫలితాల్లో సత్తా చాటిన లిటిల్ ఫ్లవర్స్



**ప్రజాపక్షం/భద్రాచలం :** విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు మరోసారి ప్రభంజనం సృష్టించారు. ఉమ్మడి జిల్లా లోనే ప్రథమ స్థానంతో పాటు అత్యధిక రాష్ట్ర స్థాయి ర్యాంకులను విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ప్రథమ సం. ఎంపిసి విభాగంలో ఎండి సన తబస్సు 467/470 మార్కులు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొదటి స్థానంతో పాటు రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది. కె జాహ్నవి 466/470, జోత్స్నప్రియ 466, బి మోక్షిత466, ఎస్ లిఖిత 466,డి దివ్య దర్శిని 463, టిఎస్ఎస్ హెచ్ వంశీధర్ 461, జి తన్మయ్ కుమారి 461, కె హేమ కనకమహాలక్ష్మి 461 మార్కులు సాధించారు. బైపిసిలో వి గ్లోరి 436/440, సిహెచ్ శశిప్రియ420, డి. శ్రావిక 417, ఎస్కే సోనియా 409, టోనీ వికాస్ 406, సిఇసి గ్రూప్‌లో ఎండి అర్షియ సుల్దాన 489/500 మార్కులు సాదించి జిల్లాలో అగ్రగామిగా నిలిచారు. ద్వితీయ సం. ఫలితాల్లో కూడా విద్యార్థులు అసాధారణ మార్కులను సాధించి రాష్ట్రంలో మొదటి స్థానంలోనిలిచారు. ద్వితీయ సం. ఎంపిసి విభాగంలో సుహాన అప్జా989/1000, ప్రవళిక 988, వి. పూజిత 983, బి మాధుర్య 983, కె నిఖిల్ 983 మార్కులు సాధించి ఉమ్మడి జిల్లాలో ఎల్ఎఫ్ విద్యార్థులకు తిరుగులేదని రుజువు చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు మాట్లాడుతూ ఇది విద్యార్థులు, అధ్యాపకుల సమిష్టి విజయమన్నారు. సాధారాణ విద్యార్థులతో అసాధరణ ఫలితాలు రాబట్టడమే లిటిల్‌ఫ్లవర్స్ ఏకైక లక్ష్యమని చెప్పారు. విద్యార్థులతో పాటు, అధ్యాపకులను అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో త్రివేణి అఖండ విజయం



**ప్రజాపక్షం/భద్రాచలం :** విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో త్రివేణి కాలేజీ విద్యార్థులు అఖండ విజయాన్ని కైవసం చేసుకున్నారు. డివిజన్ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి మరో సారి సత్తా చాటారు. ప్రథమ సం. ఎంపిసి విభాగంలో సిహెచ్ కౌశిక్ 467/477, పి. అలేఖ్య 463, యు చంద్రతేజ 456, బైపిసి విభాగంలో డి సత్యవేణి 414/440, జి. ఉదయలక్ష్మి 381, సిఇసి విభాగంలో ఎమ్ విజయ్ కుమార్ 480/500, డి.సృజన 430 మార్కులు, ఎంఇసి విభాగంలో కె రక్షణ్ 422/500 మార్కులు కైవసం చేసుకున్నారు. అదే విధంగా ద్వితీయ సం. ఫలితాల్లో ఎంపిసి విభాగంలో కె శ్రీకాంత్ 984/1000, టి లక్ష్మి వాసవి 979, పి నేశ్వంత్ రెడ్డి 978,బైపిసిలో ఎం సుహిత 979, జి . తులసి లక్ష్మి 971, కే మేఘన 927 మార్కులు, సిఇసి విభాగంలో జి మౌనిక 948, బి. దుర్గా భవాని 934 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను కాలేజీ చైర్మన్ కోడూరి సత్యనారాయణ, కరస్పాండెంట్ ఉషారాణి, ప్రిన్సిపల్, అధ్యాక బృంధం అభినందనలు తెలిపారు.

# గ్రామపంచాయతీలో సమస్యలు ఉంటే నేరుగా తెలపండి



**ప్రజాపక్షం/పినపాక:** గ్రామపంచాయతీలో సమస్యలు ఉంటే నేరుగా తనకు నేరుగా గాని లేదా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గాని తెలియజేయాలని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు మండల ప్రజలను కోరారు. బుధవారం పినపాక మండలం జగ్గారం, పాండు రంగాపురం, పాత రెడ్డిపాలెం గ్రామపంచాయతీలో పర్యటించారు. జగ్గారం గ్రామంలో ఆదివాసీ సంఘం నాయకులు గోగ్గల రామకృష్ణ దొర తమ గ్రామపంచాయతీలో సమస్యలు ఉన్నాయని ఎంపీఓ కు తెలపడంతో ఆ ప్రాంతానికి వెళ్లి నేరుగా గ్రామస్తులు వాడికి సమస్యలు తెలుసుకున్నారు. గతంలో ఎన్ని సార్లు పంచాయతీలకు చెప్పిన ప్రయోజనం లేదని ఆయన ముందు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆవేదన విన్న ఎంపీఓ వెంటనే సమస్యను పరిష్కరించాలని, వెంటనే తాగు నీరు అందించాలని స్థానిక సెక్రటరీని ఆదేశించారు. తమ సమస్య తెలిపిన వెంటనే స్పందించిన ఎంపీఓ కు గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలు గ్రామపంచాయతీ లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. వేసవిలో తాగునీటి సమస్య పైనే కాకుండా గ్రామపంచాయతీలలో పంచాయతీ విధులను సైతం నిర్వహించాలని సెక్రటరీలకు సూచించారు. చెత్తను డంపింగ్ షెడ్ లకు తరలించడం తప్పనిసరి అని తెలియజేశారు. అనంతరం వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ చంద్రకుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఇంటర్ ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి విద్యార్థులు ప్రతిభ చాటారు. ప్రథమ ఇంటర్ ఎంపిసి విభాగంలో కె హాసిని 468/470 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మెరిసింది. భరత్ 467, ఎం సాయిసంజన 466, డి నిఖిల్ 466, వై స్ఫూర్తి 466, వర్షిత 464, అభిజిత్ 464, శివ శంకర వరప్రసాద్ 464, సంహిత 464, షేక్ తమన్నా 463, సయ్యద్ అబ్దుల్ నదీ 463, ఎన్ భవిత 462, షేక్ అమ్రీన్ 462, ఎ లహరి 462, ఎ. సంతోష్ 462, జి పూజిత 462, ఎ లహరి. ఎ సంతోష్, పూజిత, 462 మార్కులు, ఎం గౌతం భరత్, డి హర్షవర్ధన్ 461 మార్కులు, కె తనూష్ 460 మార్కులను సాధించారు. సీనియర్ ఇంటర్‌లో బైపిసి విభాగంలో కె సాయి కిరణ్ 989/1000. ఎం సాద్విక్ 988, ఎల్ పూజిత 987, షేక్ అయేషా తరన్నుమ్ 987 మార్కులు సాధించారు. ఎంపిసి గ్రూప్‌లో జి. చంద్ర ప్రియ 986 కైవసం చేసుకున్నారు. చక్కటి ఫలితాలను రాబట్టిన విద్యార్థులను డైరెక్టర్లు మాచవరపు కోటేశ్వరరావు, గొల్లపూడి జగదీష్, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ సిహెచ్ కృష్ణకిషోర్ అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/కారేపల్లి:** బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో కారేపల్లిలో నిర్వహిస్తున్న మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాల టిఎంఆర్ఎస్ అండ్ జెసి వైరా జి1 విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శైలజ తెలిపారు. విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బైపిసి నందు షేక్ నస్రీన్ 975/1000 ప్రథమ ర్యాంకు, ఎం.మేరిగ్రేస్ 942/1000 ద్వితీయ ర్యాంకు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఎంపిసి నందు షేక్ ఆసియా 968/1000 ప్రథమ ర్యాంకు, ఎస్.లక్ష్మి ఉత్తేజిత 945/1000 ద్వితీయ ర్యాంకు సాధించారు. ప్రథమ సంవత్సరం బైపిసం నందు జి.దివ్యశ్రీ 434/440 ప్రథమ ర్యాంకు, షేక్ జైబున్నిస 428/440 ద్వితీయ ర్యాంకు సాధించారు. అలాగే ప్రథమ సంంవత్సరం ఎంపిసి నందు షేక్ శైనుష 462/470 ప్రథమ ర్యాంకు, జి.కావేరి 460/470 ద్వితీయ ర్యాంకు సాధించారు. అత్యుత్తమ మార్కులు కనబరిచినందుకు గాను విద్యార్థినిలను ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శైలజ, అధ్యాపక బృందం అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ విద్యార్థులు

**ప్రజాపక్షం/గుండాల :** ఇంటర్ పరీక్షా ఫలితాలలో సత్తా చాటిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు . స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరంలో 47 కు 38 మంది ఉత్తీర్ణత సాదించగా, కస్తూరిభగాంధి కళాశాలలో మొదటి సంవత్సరంలో 15కి 15 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణతను సాదించారు, రెండోసంవత్సరంలో 15కు 14 మంది ఉత్తీరణతను సాదించారు. గురుకుల కళాశాలలో మొదటి సంవత్సరంలో 107కుగాను 98 మంది విద్యార్థులు ఉత్తీర్ణతను సాదించారు. రెండోసంవత్సరంలో 109కి గాను 109 మంది ఉత్తీర్ణతను సాదించి తమ సత్తాను సాదించుకున్నారు. కళాశాల యాజమాన్యం విద్యార్థులను అబినందించారు.

# నూతన వధూవరులకు ఆశీర్వాదం



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు మండలం మద్దులగూడెం గ్రామంలో తాటి వెంకటేశ్వర్లు వెంకటరమణ కుమారుడు, తాటి నరేష్‌అలివేలు వివాహం బుధవారం నాడు తన స్వగృహంలో జరిగాయి. ఈ వివాహ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాటబోయిన నాగేశ్వరరావు, సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్ రావు, పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, నాయకులు ఎస్ కే సర్వర్, మంగి వీరయ్య తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# మీ ఆడబిడ్డను ఆశీర్వదించండి



**ప్రజాపక్షం/మణుగూరు:** ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరి ఆశీర్వాద బలంతో రెండవసారి యంపిగా పోటీచేస్తున్నానని కవిత అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరంతరం నా.. శక్తి మేరకు మీ.. ఇంటి ఆడబిడ్డగా మీ..వెంటే ఉన్నాను.. కరోనా వంటి కష్టకాలంలో కూడా మీతో కలిసే నడిచానని, పార్లమెంట్ సభ్యురాలిగా పరిధికి మించి ప్రగతిలో బాగమయ్యానని, పార్లమెంట్ లో తెలంగాణ గొంతుకను వినిపించి మహబూబాబాద్ ప్రజల పోరాటస్ఫూర్తిని దేశానికి తెలిసేలా చేసానని, మీకు కష్టం వచ్చినప్పుడు కన్నీరు తుడిచే కుటుంబ సభ్యురాలినయ్యానని, ఆపదలో ఉంటే వెంట నిలబడి ధైర్యం చెప్పే ఆడబిడ్డనయ్యానని, అవసరం వచ్చినప్పుడు ఆసరగా నిలబడే ధైర్యం అయ్యానని, మొత్తంగా ఈ ఐదేళ్ళు మీ మనిషిగా మీతోనే ఉన్నాను, మీవెంటే ఉన్నానన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు పరామర్శ



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి మండలంలోని రామాంజనేయపురం గ్రామంలో మంగళవారం జరిగిన అగ్ని ప్రమాదంలో అగ్నికి ఆహుతి అయిన దేవళ్ళ వెంకటేష్ ఇంటిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ పరిశీలించారు. ఈవిషయం ఎంఎల్‌ఏ జారె ఆదినారాయణ దృష్టికి తీసుకువెళ్ళి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని, కుటుంబానికి రూ 3వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ , మాధారం పంచాయితీ సెక్రటరీ, మండల కాంగ్రెస్ నాయకులు రాంబాబు, పిడియాల బుజ్జి, సురభి, రాజేష్, గ్రామ పెద్దలు ఈర్ల సంజీవ్, దేవళ్ళ శివ పాల్గొన్నారు.

# శ్రీ మహాలక్ష్మి అమ్మవారి గుడి నిర్మాణ శంకుస్థాపన



**ప్రజాపక్షం/గుండాల :** శిధిలావస్థలో ఉన్న మహాలక్ష్మి అమ్మవారి గుడిని తొలగించి బుదవారం గుడి పుణ నిర్మించేందుకు అదేస్థానంలో గుండాల గ్రామానికి చెందిన పోలుకనకయ్య,రాజేశ్వరి దంపతులతోపాటు, ఆయన కుమారుడు పోలు రమేష్ రేణుక దంపతులు నిర్మాణవ్యయాన్ని ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. దీనితో బుదవారం గుడి నిర్మాణ పనులకు శంఖుస్థాపన కార్యక్రమాన్ని పండితుల మంత్రోచరణ మధ్య పనులను ప్రారంబించారు. కార్యక్రమంలో గుడి నిర్మాణ కమిటి సభ్యులతో పాటు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# పేద ఆర్యవైశ్య కుటుంబాలను ఆదుకుంటా..

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** నన్ను గెలిపిస్తే పేద ఆర్యవైశ్యుల కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటానని ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు, మరల జిల్లా అధ్యక్షుడిగా గెలిపిస్తే ఆదుకుంటానని తెలిపారు. బుధవారం చంద్రుగొండలో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య సంఘం విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 28న జరగనున్న ఆర్య సంఘం జిల్లా ఎన్నికల్లో తన జిల్లా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నానని నన్ను గెలిపించాలని కోరారు. ఆర్యవైశ్య సంఘం భవనం కోసం ఏర్పాటు చేసేందుకు స్థలానికి ఆరు లక్షల ఆర్థిక సాయం అందజేయటం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో పేద ఆర్యవైశ్యుల వివాహా శుభకార్యాలకి ఉచితంగా ఫంక్షన్ హాల్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అదే విధంగా జిల్లాలో ఈ ఎన్నికల్లో పాల్గొనే పేద ఆర్యవైశ్యులకు సభ్యత రుసుము నేనే చెల్లిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు పెండ్యాల విజయభాస్కర్, తాటిపల్లి సుబ్బారావు, మధు, నగేష్, కొదుమూరి కోటేశ్వరరావు, మల్లికార్జునరావు, రాజేష్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి శేషగిరిరావు, సంకా కృపాకర్, సంక శంకర్, హరిబాబు, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో కృష్ణవేణి ప్రభంజనం

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఇంటర్ ఫలితాల్లో కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల యాజమాన్యం బుధవారం తెలిపింది. సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గాను వి. హాసిని 992, ఎ. వైష్ణవి 992, ఎ. నాగచైతన్య 988, ఎం. చాతుర్య 986, జి. చందాన ప్రియ 986, టి. షణ్ముఖ నంద ఆదిత్య 986, పి. శామ్ శ్రీనీర్ 984, జి. రామ్ తేజ 984, జి. సంతోష్‌కుమార్ 984 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. సీనియర్ బైపిసి విభాగంలో 1000 మార్కులకు గాను కె. సాయి కిరణ్ 989 , ఎం. సాద్విక్ 988, ఎల్. పూజిత 987, ఎస్‌కె అయేషా తారనుమ్ 987, కె. హరిప్రియ 983, కె. జీషిత దేవి 982, బి. ఉమాశ్రీ 981 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను కె హాసిని 468, ఎన్. వివేక్ 467, టి. వర్షిత 467, ఎ. భరత్ 467, టి. తరుణ్ 466, పి. యశస్వి 466, ఎస్. సంతోష్‌రెడ్డి 466, కె. రేవంత్ 466, ఎస్. సాయి సంజన 466, డి. నిఖిల్ 466, వై. స్ఫూర్తి 466 మార్కులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను జి. జ్యోత్స్న 438, పి. సిరి మహాలక్ష్మి 437, టి. క్షీరజ436, కె. నవ్యశ్రీ 436, ఎ. రోహిత్ 436,



డి. స్వపరిక 434 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. కార్పొరేట్ స్థాయికి ధీటుగా ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సమిష్టి కృషితో సాధించినట్లు కృష్ణవేణి కళాశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్ మాచవరు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రయ్య, అకాడమిక్ ఇంచార్జిలు ఏలూరి వంశీకృష్ణ, ఏవో నిరంజన్ తదితరులు అభినందించారు.

# ఇంటర్‌లో సత్తా చాటిన విప్పలమడక విద్యార్థి



**ప్రజాపక్షం/వైరా:** ఇంటర్మీడియట్ బోర్డ్ బుధవారం ప్రకటించిన ఫలితాల్లో వైరా మండలంలోని విప్పలమడక గ్రామానికి చెందిన విద్యార్థి యడ్లపల్లి యశ్వంత్ సత్తా చాటాడు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో యశ్వంత్ 470 మార్కులు గాను 464 మార్కులు సాధించాడు. ఇంగ్లీష్‌లో 96మార్కులు, సాంస్క్రిట్‌లో 98, మ్యాథ్స్ ఏ లో 75, మ్యాథ్స్ బిలో 75 మార్కులు, ఫిజిక్స్‌లో 60 మార్కులు, కెమిస్ట్రిలో 60 మార్కులు సాధించాడు. యశ్వంత్ పదో తరగతి వరకు సిబిఎస్‌ఈ విద్యను ఖమ్మంలోని న్యూఈరా విద్యాసంస్థలకు చెందిన న్యూలిటిల్ ఫ్లవర్స్ పాఠశాలలో అభ్యసించారు. ప్రస్తుతం ఇంటర్మీడియట్‌ను హైదరాబాద్ రావిర్యాలలోని నారాయణ జూనియర్ కళాశాలలో అభ్యసిస్తున్నారు. అత్యధిక మార్కులు సాధించిన యశ్వంత్‌ను తల్లిదండ్రులతో పాటు గ్రామస్థులు అభినందించారు.

# సత్తా చాటిన దీపికకు అభినందనలు



**ప్రజాపక్షం/కరకగూడెం:** ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ పరీక్ష ఫలితాలలో మండల పరిధిలోని తాటిగూడెంకు చెందిన జాడి దీపికకు ఎంఎల్‌టిలో 500/471 మార్కులు రావడం పట్ల విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్ సంతోషం వ్యక్తం చేశారు. అలాగే తల్లిదండ్రులు జాడి రవి, సరిత సంతోషంగా ఉందని తెలిపారు. నా కుమార్తె ఇక ముందస్తులో పెద్ద స్థాయికి ఎదగాలని మనసారా దీవించారు. గ్రామంలో పెద్దలందరూ దీపికని అభినందించారు.

# ఇంటర్‌లో సాహితి జైత్రయాత్ర

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో సాహితి జూనియర్ కళాశాల తన జైత్రయాత్రను కొనసాగించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. బుధవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో ఎంపిసి జూనియర్ విభాగంలో 470 మార్కులకు గాను అద్దంకి శ్రీవల్లి 449 మార్కులు, బైపిసి జూనియర్ విభాగంలో 440 మార్కులకు గాను షేక్ కరిష్మా 417, కొండా నందిని 411 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. సిఈసి జూనియర్ విభాగంలో 500 మార్కులకు గాను తడకమళ్ల మహర్షి 452, డోలిక రమ్యశ్రీ 440, దేవకి 440 మార్కులు సాధించినట్లు, ఎంపిసి సీనియర్ విభాగంలో 1000 మార్కులకు గాను తేజావత్ పవన్ కళ్యాణ్ 975, ఉదయ్ కిరణ్ 961 మార్కులు, బైపిసి సీనియర్ విభాగంలో 1000 మార్కులకు గాను బాలు తనూజశ్రీ 973 మార్కులు సాధించారు. సిఈసి సీనియర్ విభాగంలో 1000 మార్కులకు గాను తూము స్పందన 829 మార్కులు సాధించినట్లు వారు తెలి



పారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ నాగేశ్వరరావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ , డైరెక్టర్ వెంకన్న, డైరెక్టర్ తిరుపతయ్య, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

# ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడలోని మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడిఓ మిట్టకోల చంద్రమౌళి ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ దివస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మా ట్లాడుతూ పంచాయతీరాజ్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న పనులు అనిర్వచనీయమని, అత్యవసర విభాగంగా అన్ని వేళలా ప్రభుత్వం చేపడుతున్న అన్ని పనులను ప్రజలకు చేరవేయటంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. అలాంటి పంచాయతీరాజ్ విభాగంలో పనిచేయడం అదృష్టంగా భావించి ప్రజలకు మెరుగైన సేవలందించాలని సిబ్బందిని కోరారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ శ్రీదేవి, పిఆర్ఎఇ అశోక్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో సిరిచైతన్య ప్రభంజనం

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఇంటర్ ఫలితాల్లో ఖమ్మం త్రీటౌన్‌లో గల సిరిచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించినట్లు కళాశాల కరస్పాండెంట్ సోమయ్య బుధవారం తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరం ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గాను కె. సంగీత 981, కె. దివ్య 979, కె. సాయికుమార్ 978, వి. లెనిన్ 977 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. బైపిసి విభాగంలో 1000 మార్కులకు గాను పి. నందిని 922 మార్కులు, ఎం. దివ్య 913, సిఈసి విభాగంలో 1000 మార్కులకు గాను బి. ఉమామహేశ్వరి 905, బి. గౌతమ్ 892 మార్కులు సాధించారన్నారు. ఎంపిసి విభాగంలో టి. అఖరనందన్ 459 మార్కులు సాధించారన్నారు. అత్యధిక మార్కులు సాధించిన



విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ సోమయ్య, కళాశాల డైరెక్టర్ గుంటూరు వేణుగోపాల్, అధ్యాపకులు రామారావు, రవిందర్, శ్రీనివాస్, భాస్కర్, నరేష్, రమేష్ లు విద్యార్థులను అభినందించారు.

# ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం



**ప్రజాపక్షం/ చింతకాని :** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా చింతకాని మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రామయ్య మాట్లాడుతూ దేశాభివృద్ధిలో పంచాయతీరాజ్ వ్యవస్థ ఆవశ్యకతను తెలిపి పంచాయతీరాజ్ వ్యవస్థ గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ రవీంద్రప్రసాద్, సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి, మండల పరిషత్ సిబ్బంది, ఇజిఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో గురుకుల బాలికల కళాశాల హవా

**ప్రజాపక్షం/ములకలపల్లి:** తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ఇంటర్మిడియెట్ విద్యార్థినులు 2023, 2024 విద్యా సంవత్సరంకు గాను అత్యధిక ఉత్తీర్ణతను సాధించారు. ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం 100శాతం సాధించారు. ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించి విద్యార్థినులు, ద్వితీయ సంవత్సరం ఎంపిసి బత్తుల లక్ష్మీ ప్రసన్న 1000 మార్కులకు గాను 968 మార్కులు, ద్వితీయ సంవత్సరం బైపిసి కొత్తపల్లి మల్లిక 1000 మార్కులకు గాను 968 మార్కులను, ద్వితీయ సంవత్సరం బైపిసి నందు పురుగుపాటి మనస్విని 1000 మార్కులు 959, నారెడ్ల తేజస్విని 1000 మార్కులకు గాను 950, ద్వితీయ సంవత్సరం ఎంపిసి దేరంగుల చాందినీ 1000 మార్కులను గాను 954 మార్కులను సాధించారు. అదే విధంగా 900 మార్కులకు మార్కులు సాధించిన విద్యార్థులు ద్వితీయ సంవత్సరం బైపిసి 8, ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో 6గురు, ప్రథమ సంవత్సరం





విద్యార్థినులు 80శాతం ఉత్తీర్ణతను సాధించారు. ఈసందర్భంగా కళాశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, అధ్యాపక సిబ్బంది విద్యార్థినీలకు అభినందనలు తెలిపారు.

# అంకమ్మ జాతర ప్రారంభం



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో గ్రామ ఇలవేల్పులు అంకమ్మ, మహాలక్ష్మమ్మ, మద్దిరావమ్మ జాతర సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, ఎంపిపి దొడ్డ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం జాతర వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ నెల 24 నుండి 28వ తేదీ వరకు ఐదురోజుల పాటు జాతర నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు భక్తుల సమక్షంలో పూజారి సుబ్రహ్మణ్యేశ్వరశర్మ మంత్రోచారణతో మంగళ తోరణాలతో ఆలయాన్ని అలంకరించారు. అనంతరం రాత్రి అమ్మవార్ల ఊరేగింపును మేళతాళాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దొడ్డ చిన్నశ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్, దుగ్గినేని సత్యనారాయణ, నున్న వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, దొడ్డ సాందీపులు, దిరిశాల వెంకటయ్య, మారెళ్ళ ప్రసాదరావు, రాయపాటి నర్సింహారావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పాయం

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** బూర్గంపాడు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు శనగ వెంకన్న, జయమ్మ దంపతుల కుమారుడు కిరణ్ ప్రతిభల వివాహ వేడుకకు బుధవారం పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మాజీ సొసైటీ ఛైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బూర్గంపాడు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మందా నాగరాజు, యువజన నాయకులు భజన సతీష్, భజన ప్రసాద్, చిప్పారాజు, దాసరి సాంబ, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ పాల్స్ కాలేజీలో ఉత్తమ ఫలితం



**ప్రజాపక్షం/భద్రాచలం :** ఇంటర్ ఫలితాల్లో స్థానిక సెయింట్ పాల్స్ విద్యార్థిని ఎం హన్సిక సత్తా చాటింది. ఎంపిసి విభాగం చదివిన హన్సిక్ 468/470 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ద్వితీయ ర్యాంకును కైవసం చేసుకుంది. అఫ్రజ్ అలి 465, తేజస్, ఫణి కార్తీక్, నీతూ అనూషలు 463, పూజిత శ్రీ 462 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు కైవసం చేసుకున్న విద్యార్థులను ప్రిన్సిపల్ డా.కె అబ్రహం, రేవ. రాధామంజరి అభినందించారు.

## లయన్స్‌క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 2

# నంబూరి మధు అనారోగ్యంతో మృతి




**ప్రజాపక్షం/వైరా:** లయన్ విడిజి2 దాల్‌మిల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నంబూరు మధుసూదన్‌రావు(61) బుధవారం ఉదయం అనారోగ్యంతో హైదరాబాద్‌లో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. నంబూరి మదు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అయితే గత పది రోజుల క్రితం ఆయన ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రెండు రోజుల క్రితం చికిత్స పొందుతున్న నంబూరి మధు గుండెపోటుకు గురయ్యారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆయన అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎంతోమందికి లయన్

### సేవా కార్యక్రమాల్లో మధు సేవలు మరువలేనివి



సేవలు ద్వారా అండగా నిలిచారు. దాల్‌మిల్ రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేస్తున్న మధు మిల్లర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా, జోన్ చైర్మన్‌గా, రీజనల్ చైర్మన్‌గా పనిచేసిన నంబూరి మధుసూదన్‌రావు గత ఏడాది జరిగిన ఉమ్మడి ఖమ్మం, నల్గొండ జిల్లాల వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 ఎన్నికల్లో గెలుపొందారు. వచ్చే జూన్ నెలలో ఆయన గవర్నర్1గా బాధ్యతలు స్వీకరించాల్సి ఉంది. నంబూరి మధుకి భార్య శైలజ, సంధ్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నంబూరి మధు మృతితో ఆయన సోదరులు, సోదరీమణులు నంబూరి సత్యనారాయణ, నంబూరి రామారావు, నంబూరి శ్రీనివాసరావు, నంబూరి నర్సింహారావు, సోదరీమణులు నాగేశ్వరి, దేవిశెట్టి రాణితో పాటు కుటుంబ సభ్యులు కన్నీరుపర్యం అయ్యారు.

# నంబూరి మధుకు పలువురు సంతాపం



**ప్రజాపక్షం/వైరా:** అనారోగ్యంతో మరణించిన లయన్ నంబూరి మధు మృతికి పలువురు సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో లయన్ గవర్నర్ శివప్రసాద్, లయన్ ఫాస్ట్ గవర్నర్‌లు డాక్టర్ కాపా మురళీకృష్ణ, యరమల ప్రభాకర్‌రెడ్డి, తీగల మోహన్‌రావు, నేటి రఘుపతి, గోలి అమరేందర్‌రెడ్డి, జిగిని భీమయ్య, వనమా విశ్వేశ్వరరావు, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, లగడపాటి ప్రభాకర్, వుంద్రు శ్యామ్‌బాబు, వుంద్రు వరలక్ష్మి, మాదినేని సునీత, పెనుగొండ ఉపేందర్, సూతాకిన జైపాల్, ముళ్ళపాటి సీతారాములు, కట్టా కృష్ణార్జున్‌రావు, భూమాత క్రిష్ణమూర్తి, వనమా చిన్ని, మిట్టపల్లి సత్యంబాబు, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సతీష్‌కుమార్, డాక్టర్ జ్యోతి, యామాల గోపాలరావు, బొంతు రాంబాబు, బొంతు సమత, మేడా ప్రసాద్, తాంద్ర రమేష్, పులి కృష్ణార్జున్‌రావు, కొత్తా వెంకటేశ్వరరావు, మేడా సంపత్, బుచ్చిరామారావు, సూతకాని ప్రేమ్‌చందు, గొల్లమందల విజయ్, మాదినేని ప్రసాద్, చింతనిప్పు వెంకటయ్య, పొదిలి హరినాథ్, శీలం వెంకటనర్సిరెడ్డి, దాసరి దానియేలు, బాణాల వెంకటేశ్వర్లు, రంగా సత్యనారాయణ, పుప్పాల అనంతరామయ్య, పోలా శ్రీనివాసరావు, వజినేపల్లి చక్రవర్తి, ఫణితి సైదులు, చెరుకూరి కిరణ్, నంద్రు నాగరాజు, ఆదూరి ప్రేమ్‌కుమార్, గుడిమెట్ల మోహన్‌రావు, కట్ల సంతోష్, కర్నాటి హనుమంతరావు, సూర్యదేవర శ్రీధర్, దొంతెబోయిన గోపి, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, గంగారావు, సుంకర సుధాకర్, పల్లపు కొండలరావులో పాలు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, వ్యాపారులు సంతాపం తెలిపారు.

# శ్రీరాముడు.. నరేంద్ర మోడీ.. అభివృద్ధి



### మూడు ప్రధాన అంశాలుగా బిజెపి ప్రచారం



**ప్రజాపక్షం/ ఖమ్మం :** శ్రీరాముడు, నరేంద్ర మోడీ అభివృద్ధి ప్రధాన అంశాలుగా ఖమ్మంలో బిజెపి ప్రచారం సాగిస్తుంది. నిర్మాణంలోనే కాదు ప్రచారంలోను ఆ పార్టీ తనదైన పద్ధతిలో ప్రచారం చేస్తుంది. ఖమ్మం పార్లమెంటు బిజెపి అభ్యర్థిగా బరిలో నిలిచిన తాంద్ర వినోదరావు ఇప్పటికే తొలి దశ ప్రచారాన్ని పూర్తి చేశారు. ఆయనతో పాటు బిజెపి పరివారమంతా మూడు ప్రధాన అంశాలను ఎంచుకుని అవి ప్రజలకు వివరించి తద్వారా ప్రజలకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వినోదరావు ప్రచారం మొదలుపెట్టిన రోజు నుంచి ఒక ప్రత్యేకతను ప్రదర్శిస్తున్నారు. విమర్శలకు తావివ్వకుండా బిజెపి చేసింది చెబుతూ చేయబోయే దానిపై హామీలు ఇస్తూ ఓట్లు అడుగుదాం. దేశ పునః నిర్మాణం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి లక్ష్యాలుగా పనిచేస్తున్న మోడీ ప్రభుత్వానికి మరో అవకాశం ఇవ్వమని విజ్ఞప్తి చేద్దాం. విమర్శలు, ప్రతి విమర్శలకు తావివ్వద్దన్న వినోదరావు ఇప్పటి వరకు అదే రీతిలో ప్రచారం సాగిస్తున్నారు. శ్రీరాముని ఆదర్శాలను బిజెపి మాత్రమే పాటించగలదని సత్ప్రవర్తన, నీతివంతమైన పాలన, నిస్వార్థ ప్రజాసేవ, రామరాజ్యంలో ఉండేవని ఇప్పుడు బిజెపి పాలనలో మాత్రమే ఇవి సాధ్యమవుతాయని బిజెపి తన ప్రచారంలో పదే పదే ప్రస్తావిస్తుంది. ప్రభుత్వం లో ఎటువంటి అవినీతి లేకుండా, తన పర బేధం లేకుండా పాలన చేస్తున్న మోడీ పాలన తీరును ప్రజలకు వివరిస్తున్నారు. పదేళ్ల కాలంలో మోడీ చేపట్టిన కార్యక్రమాలు తద్వారా దేశంలో వచ్చిన మార్పులు బిజెపి పాలన పట్ల ప్రజల సానుకూలతను ప్రచారంలో ఏకరువు పెడుతున్నారు. వందల సభల్లో పాల్గొన్న తాంద్ర వినోదరావు ఇంత వరకు ఏ రాజకీయ పక్షంపైనా విమర్శ చేయలేదంటే ఆయన ప్రచార తీరు ఏవిధంగా ఉందో అవగతమవుతుంది. ఖమ్మం పార్లమెంటు పరిధిలోని వనరులకు తగిన విధంగా చేయాల్సిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేస్తూ తాను గెలిస్తే చేపట్టబోయే అభివృద్ధి పనులపై హామీలు ఇస్తున్నారు. మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ఆయన తెలుపుతూ పారిశ్రామిక వనరులు ఉన్న ఖమ్మం పార్లమెంటు పరిధిలో ప్రతి వనరును సద్వినియోగం చేసుకుని కర్మాగారాల నిర్మాణం చేపట్టడం ద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆయన హామీ ఇస్తున్నారు. ప్రధానంగా విద్య, వైద్యం పై దృష్టి సారించనున్నామని హామీ ఇస్తున్న వినోదరావు ప్రచారం ఆకట్టుకుంటుంది. దీనికి తోడు అయోధ్య ఆలయ నిర్మాణం అందుకు సంబంధించి బిజెపి చేపట్టిన ప్రచారం కూడా కొంత సానుకూల అంశంగా మారింది. ఇక వ్యవసాయక ప్రధానమైన ఈ పార్లమెంటు పరిధిలో వ్యవసాయ అభివృద్ధి చర్యల గురించి సైతం వివరిస్తున్నారు. ఇక బిజెపి క్యాడర్ తనదైన రీతిలో ఓటర్లను కలిసి బిజెపి గెలుపు ఆవశ్యకతను వివరిస్తున్నాయి. మొత్తంగా బిజెపి అభ్యర్థి తాంద్ర వినోదరావు ప్రచారం సరి కొత్త రీతిలో సాగుతుంది.

## కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల ప్రతిభ




**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టణాలకు దీటుగా కార్పొరేట్ స్థాయి కళాశాలతో పోటీ పడుతూ అత్యుత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చారని తిరుమలాయపాలెం కేజిబివి ప్రత్యేక అధికారి కే.రమా కుమారి, పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు ఎస్.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో కేజిబివిలో మొదటి సంవత్సరంలో ఎంపిసిలో సిహెచ్.వెన్నెల 423, బైపిసిలో బి.త్రిష 374 మార్కులతో మొదటి స్థానంలో నిలిచి 51 శాతం మంది రెండో సంవత్సరం ఫలితాలలో ఎంపిసిలో జి.రష్మిత 958, బైపిసిలో సిహెచ్.అనూష 912 మార్కులతో 77 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. అదే విధంగా పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపిసిలో కార్తీక 435, వృత్తి విద్యా కోర్స్‌లో ఎం.అంజి 480 మార్కులతో, రెండో సంవత్సరం ఫలితాలలో ఎంపిసిలో బి.ప్రదీప్ 948, బైపిసిలో పి.రేణుశ్రీ 935 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను ఆయా కళాశాల ప్రత్యేక అధికారిలు, పధానాచార్యులు, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి రాణించిన క్రాంతి విద్యార్థులు



**ప్రజాపక్షం/వైరా:** ఇంటర్ ఫలితాల్లో క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిమార్కులు సాధించారని విద్యాసంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత ఓ ప్రకటనలో తెలిపారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవి కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. జూనియర్ ఇంటర్ సీఈసి విభాగంలో ఎం.గౌతమి 464/500, ఎం.శ్రావణి 444/500, ఎస్.భవాని 436/500, సిహెచ్.సౌజన్య 428/500, హెచ్ఈసి విభాగంలో ఎండి.ఫరీనా 436/500, ఎంపిసి విభాగంలో షేక్ సానియా 448/470, షేక్ రియాజ్ 440/470, బైపిసి విభాగంలో జి.భాగ్యలక్ష్మి 422/440 రాష్ట్రస్థాయి మార్కులు సాధించారని, రెండవ సంవత్సరం ఫలితాల్లో సీఈసి విభాగంలో షేక్ రిజ్వాన 945/1000, ఎంపిసి విభాగంలో షేక్ మైభూబి 1000, షేక్ హర్షద్ 908/1000, బైపిసి విభాగంలో బి.షారోను 800/1000 మార్కులు సాధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్‌సంక్రాంతి రవికుమార్, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ప్రిన్సిపాల్ కృష్ణారావు, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, వేణు, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో గురుకుల కళాశాల ప్రభంజనం

**ప్రజాపక్షం/వైరా:** వైరాలోని తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ప్రధమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ప్రభంజనం కొనసాగించారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్‌లో 32 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 32మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపిసి పరీక్ష ఫలితాల్లో ఎం.సింధు 975/1000, టి.ప్రవళిక 972/1000, జి.ఉషారాణి 970/1000 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ ఎంపిసిలో 28 మంది విద్యార్థులు పరీక్షలు వ్యాగా 26మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పి.నాగమణి 985/1000, ఎస్.సోనుశృతి 982/1000, ఆర్.నందిని 979/1000 మార్కులు సాధించారు. ప్రదమ సంవత్సరం ఇంటర్మీడియట్ ఎంపిసిలో 37మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 35మంది విద్యార్థులు ఉత్తీర్ణ త సాధించారు. ఎస్.భవిత 466/470, బి.శరణ్య 462/470, ఏ.స్వాతి 460/470 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రధమ సంవత్సరం బైపిసిలో 28మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 25మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. డి.మానస 435/440, పి.రోషిని 443/440, బి.గౌతమి 428/440 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రమా మాట్లాడుతూ ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో నలందా విద్యార్థుల ప్రభంజనం

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** విడుదలైన ఇంటర్ ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని నలందా విద్యార్థులు మార్కులు ప్రభంజనాన్ని సృష్టించారు. జూ.ఇంటర్ ఎంపిసి విభాగంలో లిక్కి విష్నత 468/470 మార్కులు సాధించి రాష్ట్ర ప్రథమ స్థానంలో నిలిచారు. షేక్ రుబీన 467, గొడుగు గ్రీష్మ 467, షేక్ నగీన సాఫియా 466, ధరావత్ సింధు 466, సాయి ప్రియవర్షిణి, ప్రసన్న లక్ష్మీ 466, భాను ప్రకాష్ రెడ్డి 465 మార్కులు సాధించారు. మరో 26 మంది విద్యార్థులు 460 మార్కులకు పైగా మార్కులు దక్కించుకున్నారు. బైపిసి విభాగంలో భావన శ్రీ 436/440, తాడిపర్తి ఝాన్సీ 436, మహ్మద్ మహినూర్ 435, మహ్మద్ సుమయా 434, ఎం.జోగేంధర్ 464 సాధించగా, 12 మంది విద్యార్థులు 440కి పైగా మార్కులు సాధించారు. సిఇసిలో చర్విత శ్రీ 452/500 మార్కులు వచ్చాయి. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో పగడాల సాయి మనోజ్ 989/1000, గుబ్బా పావని, 989, జి.సాయిచంద్ 988, జంగా వర్ష 988, శాహీర్ అన్సారీ 987, జి పవన్ 986, పి.స్నేహా 986, కె వరుణ్ 986 మార్కులు. బైపిసిలో నందు జ్ఞాన చరిత 989/1000, బి. సాయి సమైఖ్య 983, ఎంఇసి విభాగంలో నోముల రాజేష్ 942/1000 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు రాబట్టిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఎంవి చౌదరి, సిఇఓ ఎం చైతన్య కృష్ణ అభినందిచారు.